క్లుప్తంగా

ఉపకార వేతనాలు విడుదల చేయాలి

దేవరకొండ : పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలని యూఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు వంగూరి వెంకటేశ్వర్లు, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం దేవరకొండ పట్టణంలో ఏర్పాటు చేసిన ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సుభాన్, ప్రభుదాస్, ఆసిఫ్, జగన్ తదితరులున్నారు.

బాలికలు చదువును నిర్లక్ష్యం చేయొద్దు



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి

నిడమనూరు : బాలికలు చదవును నిర్లక్ష్యం చేయొద్దని కేసీఆర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని ఊట్కూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8–10తరగతి విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, స్టడీ మెటీరియల్‌ను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహ, ఉపాధ్యాయులు మల్లారెడ్డి, చంద్రశేఖర్, నరేందర్, బీఆర్ఎస్ నాయకులు నరసింహాచారి, జానయ్య, మధుసూదన్‌రెడ్డి, అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవికుమార్, రోహిత్ రెడ్డి, అరుణ్ ప్రసాద్ పాల్గొన్నారు.

గురుకుల ఉద్యోగుల వేతనాలు పెంచాలి

త్రిపురారం : ఎస్టీ బాలికల మినీ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉద్యోగుల వేతనాలు పెంచాలని ఆ పాఠశాల ఉద్యోగులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఏదుట వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సైదులుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 24 ఏళ్లుగా చాలిచాలని వేతనాలతో పని చేస్తూ ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ సంఘం సభ్యులు విజయ లక్ష్మీ, అంజిబాబు, సైదులు, గురుకుల సిబ్బంది సక్రీ, కమలాదేవి, సరోజ, సైదమ్మ, శ్వేత, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఇబ్బందులు లేకుండా చూడాలి

మిర్యాలగూడ : గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెలో ఉన్నందున గ్రామాల్లో అభివృద్ధికి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంపీడీఓ జ్యోతిలక్ష్మీ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధిహామీ సిబ్బందికి నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో ఇంకుడుగుంతలు ఏర్పాటు చేయాలని, తెలంగాణ హరితహారం కార్యక్రమం కింద మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో కొత్త సిబ్బందిని చేర్చుకోని గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, టీఏలు సౌజన్య, రాజేశ్వరి, పురుషోత్తం, పాల్గొన్నారు.

మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం అని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి అన్నారు. మంగళవారం బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొంపల్లి, తిరుమలగిరి గ్రామాల్లో మొక్కలను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భగవాన్ నాయక్, జెడ్పీటీసీ సూర్యభాషా నాయక్, వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

పెద్దవూర : విద్యతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండు రంగారెడ్డి అన్నారు. బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పర్వేదుల ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు 100బ్యాగులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. మండలంలోని పర్వేదులలో అనారోగ్యంతో బాధపడుతున్న ఏడు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, సర్పంచులు మనోహర్‌రెడ్డి, జానార్దన్‌రెడ్డి, జ్యోతిరామకృష్ణ నాయక్, ప్రభావతి సంజీవరెడ్డి, కోటేష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చందంపేట : మండంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన గజ్జల వెంకటేష్ కిడ్నీ సమస్యతో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్‌నాయక్ వెంకటేష్ తల్లిదండ్రులను కలుసుకొని ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. ఈ మేరకు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ నర్సింహా, ఎంపీపీ జానుయాదవ్, శిరందాసు కృష్ణయ్య, పాషా, రాములు, సైదులు, ముత్యం, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పంతోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతి సాధించిందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం దేవరకొండ మండలం కొండభీమనపల్లి రైతు వేదిక వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేసిన పాపం కాంగ్రెస్ పార్టీదేనన్నారు. కాంగ్రెస్ హయాంలో కాలిపోయే మోటార్లు, ఎండిపోయిన పైర్లు అసెంబ్లీలో ప్రదర్శించే పరిస్థితి నాడు ఉండేదని ఆయన గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనేడు వ్యవసాయం పండుగలా మారిందన్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు బేషరతుగా క్షమాపణ



దేవరకొండలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు మారుపాకుల సురేష్‌గౌడ్, చింతపల్లి సుభాష్, టివిఎన్.రెడ్డి, మునికుంట్ల వెంకట్‌రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ, వడ్త్య దీప్లా, కడారి తిరుపతయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

పీఏపల్లి మండలం ఎర్రగుంటతండాకు చెందిన 40 మంది మంగళవారం దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, వల్లపురెడ్డి, అంజిరెడ్డి, చందు ఉన్నారు.

చందంపేట : 24 గంటల ఉచిత కరెంటు, రైతు బీమా, రైతు బంధు ఇలా అనేక సంక్షేమ పథకాలతో సీఎం కేసీఆర్ రైతు బాంధవుడయ్యారని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం చందంపేట రైతు వేదిక వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముత్యాల సర్వయ్య, సర్పంచ్ దొండేటి మల్లారెడ్డి, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, గోసుల అనంతగిరి, కేతావత్ శంకర్‌నాయక్, లోక్యానాయక్, బొల్లు రామకృష్ణ, కొండల్‌రెడ్డి, మహేశ్ పాల్గొన్నారు.

రైతుల కష్టాలను తీర్చిన అపర భగీరథుడు కేసీఆర్

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : 24గంటల ఉచిత విద్యుత్‌ను అందించి రైతులకు కష్టాలు తీర్చిన అపర భగీరథుడు సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలంలోని ఉట్లపల్లి గ్రామంలోని రైతువేదికలో నిర్వహించిన రైతు సమావేశంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. గతంలో చంద్రబాబు రైతులకు 6గంటలు, కాంగ్రెస్ 8గంటల అరకొర కరెంట్‌ను రాత్రి సమయాల్లో ఇచ్చారన్నారు. దీంతో రైతులు రాత్రి సమయాల్లో పొలాలకు వెళ్లి విష సర్పాలకు, విద్యుదాఘాతానికి గురై మృతిచెందిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని అన్నారు. వ్యవసాయానికి 24గంటల కరెంట్ అవసరం లేదని 3గంటలు సరిపోతుందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చెప్పడం మూర్ఖత్వమని, ఆయనకి వ్యవసాయం గురించి తెలియదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు



ఉట్లపల్లి రైతువేదికలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

బంధు సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, మండల పార్టీ అధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ శాగం ఆదిరెడ్డి, నాయకులు పేలపోలు తిరుపతమ్మ, భిక్షంగౌడ్, ఏడుకొండలు, రామకృష్ణ, యాదగిరి, భిక్షనాయక్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

రైతులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే నోముల భగత్

త్రిపురారం : రైతులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని నీలాయిగూడెం క్లస్టర్‌లో రైతు వేదికను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులకు వ్యవసాయంలో వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పొంది వివిధ పంటల సాగులో అధిక దిగుబడులు సాధించే విధంగా అవగాహన సదస్సులు నిర్వహించుకోవడానికి ప్రభుత్వం రైతు వేదిలను నిర్మించిందన్నారు. కాగా రైతు వేదిక ప్రారంభోత్సవ కార్యక్రమానికి నీలాయి గూడెం సర్పంచ్ ముడిమళ్ల కొండమ్మ హజరయ్యారు. అయితే కొందరు నీలాయి గూడెం గ్రామ బీఆర్ఎస్ నాయకులు అతి ఉత్సాహం ప్రదర్శించి వేదికపైన కూర్చొన్న సర్పంచ్ ముడిమళ్ల కొండమ్మను వెంటనే పంపించారు. రైతు వేదిక ప్రారంభం అనంతరం ఎమ్మెల్యే ఉచిత కరెంటు విషయమై రైతులతో బీఆర్ఎస్ పార్టీ సమావేశం ఉండడంతో నీలాయి గూడెం సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ కావడంతో అక్కడి నుంచి పంపినట్లు బీఆర్ఎస్ నాయకులు ద్వారా తెలిసింది.

కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దు

సీఎం కుర్చీ కోసం కొట్లాడుకునే కాంగ్రెస్ నాయకుల మాయ మాటలను నమ్మొద్దని, రైతులకు అండగా నిలవడం బీఆర్ పార్టీ పాలనలో సీఎం కేసీఆర్‌కే సాధ్యమని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్ అన్నారు. సాగుకు ఉచిత



త్రిపురారం : నీలాయి గూడెంలో రైతు వేదికను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్

విద్యుత్ విషయమై టీపీసీసీ అధ్యక్షుడు అనుచిత వాఖ్యలు చేశారని ఆరోపిస్తూ మండలంలోని నీలాయి గూడెం, త్రిపురారం, దుగ్గెపల్లి గ్రామాల్లోని రైతు వేదికల్లో రైతులతో సమావేశం నిర్వహించారు. మూడు పంటల బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలా, మూడు గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలో రైతులు ఆలోచన చేసుకోవాలని తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించారు. ఈ కార్యక్రమంలో ట్రికార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి, త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు బహునూతుల నరేందర్, రైతుబంధు సమితి అధ్యక్షుడు అనంత రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జయరాం నాయక్, మహిళ అధ్యక్షురాలు దనలక్ష్మీ, రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్, జానయ్య, నాగరాజు, కృష్ణ, యూత్ అధ్యక్షుడు రవికుమార్ నాయక్, వెంకటాచారి, శ్యామసుందర్ రెడ్డి, భిక్షం, జానుకులు, యాదయ్య, సైదులు, శ్రీనివాస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేలకు వినతి

దేవరకొండ : గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికుల జేఏసీ పిలుపు మేరకు మంగళవారం దేవరకొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, సీఐటీయూ జిల్లా నాయకులు నల్లా వెంకటయ్య మాట్లాడారు. గ్రామపంచాయతీల్లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, డ్రైవర్లు, కారోబార్లకు కనీస వేతనాలు అందించడం లేదని వారు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జేఏసీ నాయకులను చర్చలకు పిలిపించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అంతకుముందు పట్టణంలోని ఆర్టీఓ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు యజ్ఞ నారాయణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి, నూనె వెంకటేశ్వర్లు, వెంకట్రాములు, మల్లయ్య, ఆంజనేయులు, నాగారాజు, లక్ష్మణ్, శ్రీను ఉన్నారు.

హాలియా : గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ, పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే నోముల భగత్‌కు పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఉపాధ్యక్షుడు అవుతా సైదులు మాట్లాడుతూ పెరిగిన నిత్యవసరాల ధరలకు అనుగుణంగా వేతనాలు లేక జీపీ కార్మికులు పస్తులతో జీవనం సాగిస్తున్నారన్నారు. కనీస వేతనం రూ. 26వేలుగా నిర్ణయించి అమలు చేయాలని, అందరికీ పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జేఏసీ జిల్లా కన్వీనర్ పోలె సాంబయ్య, జీపీ నాయకులు ప్రభాకర్, నర్సయ్య, ఆంజనేయులు, రమేష్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెతో గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవస్తం



హాలియాలో ఎమ్మెల్యే నోముల భగత్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు

గా మారిందని, కార్మికుల సమస్యలను పరిష్కరించి ప్రజల ఇబ్బందులకు తొలగించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం యాద్గార్‌పల్లి గ్రామంలో పారిశుద్ధ్యం సమస్యను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. 13 రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికుల డిమాండ్లను నెరవేర్చడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కండి లింగయ్య, నేరెళ్ల పుల్లయ్య ఉన్నారు.

పంచాయతీ కార్మికుల సమ్మెకు టీడీపీ మద్దతు

దేవరకొండ : పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు టీడీపీ దేవరకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వస్కుల కృష్ణయ్య, మద్దతు తెలిపి మాట్లాడారు. రెండు వారాలుగా పంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేపట్టినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో కుకుడాల శ్రీను, కోతి అమరేందర్ రెడ్డి, బ్రహ్మచారి, గార్లపాటి శ్రీను, రవీందర్‌గౌడ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల నిరసన

త్రిపురారం : పంచాయతీ కార్మికులు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాని కోరుతూ చేస్తున్న సమ్మె మంగళవారం కొనసాగింది. ఈ సందర్భంగా పలు ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయి. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేవోజు సురేష్, పడిశల ముత్తమ్మ, అల్లాడి శ్రీను, మేకల సైదు



దేవరకొండ : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న పంచాయతీ కార్మికులు

లు, ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పెంటయ్య, గంగమ్మ, భద్రయ్య,హుస్సేనమ్మ, చింతల సైదులు, సత్యనారాయణ, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి: తమ న్యాయమైన డిమాండ్లను పభుత్వం నెరవేర్చాలని కోరుతూ మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 13వ రోజు కొనసాగింది. కార్మికులందరికీ ట్రెజరీ ద్వారా రూ. 19 వేల వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్, బీమా సౌకర్యం కల్పించి, 51 జీవోను రద్దు చేసి మల్టీపర్పస్ విధానాన్ని తొలగించాలని కోరారు. అర్హులైన కారోబార్లకు సహాయ కార్యదర్శి హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం మండలాధ్యక్షుడు సైదులు, కృష్ణ, నాగరాజు, నర్సింహ, లక్ష్మీనర్సింహ, వెంకన్న, రవీందర్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట 13 రోజులుగా గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు మంగళవారం టీడీపీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. టీడీపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బంటు వెంకటేశ్వర్లు మాట్లాడారు. ర్మికులు చేపట్టిన సమ్మెకు తాము అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు శ్రీనివాస్, వెంకన్న, నసిరుద్దీన్‌బాబా, కాశయ్య, శ్రీను, సైదులు, నాగేందర్, శంకర్‌రావు, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, రమేష్‌నాయక్, శోభన్ పాల్గొన్నారు.

వికలాంగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



హాలియాలో వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

హాలియా : వికలాంగుల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం ఆధ్వర్యంలో మండలంలోని ఎంపీటీసీల పరిధిలోని పలు గ్రామాల దివ్యాంగ లబ్ధిదారులకు ఏర్పాటు చేసిన ట్రై సైకిళ్లను ఎమ్మెల్సీ కోటిరెడ్డి పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ వికలాంగులకు అందించే ఫలాలను సద్వినియోగం చేసుకొని బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. అనుముల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజయేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి తిరుమలగిరి (సాగర్) ఎంపీపీ ఆంగోతు భగవాన్‌నాయక్, తిరుమలగిరి జెడ్పీటీసీ సూర్యబాష్యా నాయక్, హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్, సొసైటీ చైర్మన్ కేవీ రామారావు, అనుముల వైస్ ఎంపీపీ మాలే అరుణసత్యనారాయణ రెడ్డి, రైతు బంధు సమితి కోఆర్డినేటర్ రావుల చిన భిక్షం యాదవ్, మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ ఫోరం జిల్లా అధ్యక్షుడు రావుల రాంబాబు యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు ఉన్నారు.

ఓపెన్ టెన్త్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్‌లో ప్రవేశాలకు గాను దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కో ఆర్డినేటర్ సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని అసిస్టెంట్ కోఆర్డినేటర్ కె.వెంకటేశ్వర్లు తెలిపారు. పూర్తి వివరాలకు సెల్. 9441163328కు సంప్రదించాలని కోరారు.

అధిక మొత్తంలో మొక్కలు నాటాలి



ఆన్‌లైన్‌లో కూలీల ఖాతాలను పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ కాళిందిని

పెద్దవూర : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అధిక మొత్తంలో మొక్కలను నాటాలని డీఆర్‌డీఓ కాళిందిని అధికారులన ఆదేశించారు. మంగళవారం ఆమె మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని గ్రామాల్లో కమ్యూనిటి సొఫిట్స్ నిర్మాణం, ఆడిట్ పనుల రికార్డులను త్వరితగతిన సిద్ధం చేసుకోవాలని సూచించారు. తమ ఉపాధిహామీ పనులకు సంబంధించిన అమౌంట్ ఏ అకౌంట్లో పడుతున్నాయో తెలియక ఇబ్బందులు పడుతున్నామని కూలీలు ఆమె దృష్టికి తీసుకురాగా ఆమె స్వయంగా పరిశీలించారు. ఆమె వెంట ఎంపీడీఓ రమేష్‌దీన్‌దయాల్, ఏపీఓ వెంకటేశ్వర్లు, ఈసీ కొండలు ఉన్నారు.

క్యాన్సర్‌తో భయాందోళన చెందొద్దు

మిర్యాలగూడ అర్బన్ : క్యాన్సర్‌తో బాధపడుతున్న ఎవరూ భయాందోళన చెందొద్దని, అమసరమైన చికిత్స చేస్తే నయం చేయొచ్చని హెమటాలజిస్టు గణేశ్ జైసెట్వార్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడలో క్యాన్సర్‌పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లోని సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో 350పైగా రోగులకు బోన్ మార్యరో ట్రాన్స్‌ప్లాంటేషన్ (బీఎంటీ)ని విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. బ్లడ్ కేన్సర్ రోగులకు బ్లడ్ స్టెమ్‌సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ మాత్రమే ప్రాణాలను రక్షించే చికిత్స అని తెలిపారు. ఇందుకోసం అవరమయ్యే బోన్‌మ్యారో మూల కణాలను రోగి కుటుంబ సభ్యుల నుంచి, ఇతరుల నుంచి కూడా తీసుకుని చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు కేన్సర్ పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం కేన్సర్ చికిత్స తీసుకుని పూర్తిగా కోలుకున్న వారిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి మేనేజర్ పరమేష్, అసిస్టెంట్ మేనేజర్ రాంప్రకాశ్ పాల్గొన్నారు.



క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, తీసుకునే చికిత్స విధానాన్ని వివరిస్తున్న హెమటాలజిస్టు

కాంగ్రెస్‌లో చేరిక

చింతపల్లి : మండల పరిధిలోని కుర్రంపల్లి గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్, బీజేపీ నుంచి దాదాపు 200 మంది కార్యకర్తలు దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా ప్రతిఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. సంజీవరెడ్డి, ఎంపీపీ భవాని పవన్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్, శ్రీనివాస్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, సిరాజ్‌ఖాన్, పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

చందంపేట : మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చందంపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చందంపేటలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు.

నిడమనూరు : మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా మండలంలోని ముకుందాపురంలో మ ంగళవారం ఎమ్మెల్యే భగత్ కేక్ కట్ చేశారు.

హాలియా : నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్, తన తల్లి నోముల లక్ష్మితో కలిసి రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డిని మంగళవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వాటర్స్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకల శుభాకాంక్షలు తెలిపి మంత్రికి కేక్ తినిపించారు. హాలియాలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలతో కలిసి ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాదం సంపత్‌కుమార్, జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఆప్కాబ్ మాజీ చైర్మన్ యడవెల్లి విజయేందర్‌రెడ్డి కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు.

పెద్దవూర : మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ కోటిరెడ్డి కేక్ కట్ చేసి అనంతరం అన్నదానం చేశారు. అలాగే జెడ్పీటీసీ



చందంపేటలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్



హాలియా : మంత్రి జగదీశ్‌రెడ్డికి కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్



గుర్రంపోడులో పండ్ల మొక్కలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి, పాండు రంగారెడ్డి



హాలియా : కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, నాయకులు

అబ్బిడి కృష్ణారెడ్డి, ఇతర నాయకులు వేర్వేరుగా మంత్రి జన్మదిన వేడుకలను నిర్వహించారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి, ఎంపీపీ భగవన్ నాయక్, జెడ్పీటీసీ ఆంగోతు సూర్యభాషా నాయక్ తదితరుల ఆధ్వర్యంలో ప్రధాన సెంటర్‌లో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం కేక్ చేసి , స్వీట్లు పంపిణీ చేశారు.

గుర్రంపోడు : జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా మండల కేంద్రంలో మంగళవారం ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి, రాష్ట్ర నాయకుడు మన్నెం రంజిత్ యాదవ్‌లతో కలిసి కేక్ కట్ చేశారు. బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పండ్ల మొక్కలను ఎమ్మెల్సీ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

కొండమల్లేపల్లి : రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గురువులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

గుర్రంపోడు : మండలంలోని కొప్పోలు జెడ్పీ ఉన్నత పాఠశాల 1995– 1996 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులైనా యోగేశ్వర్‌రావు, ముస్కు రాములను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బైరవోని నగేష్, బొల్లం శంకర్, తన్నీర్ నాగభూషణం, పెద్దిరెడ్డి అంజిరెడ్డి, తిరుమల్‌రెడ్డి, సరిత, జాహీదా బేగం, శారద, లక్ష్మీదేవి, వనిత పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల దోపిడీని ప్రజలకు వివరిస్తాం

మిర్యాలగూడ : తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ చేసిన కుంభకోణాలు, అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లి వివరిస్తామని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం దామరచర్ల మండలం వాడపల్లి శివాలయంలో మహా రుద్రాభిషేకం పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీకి సిద్ధమన్నారు. ఒక్క దామరచర్ల మండలంలోనే యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్ నిర్మాణంలో రూ.9వేల కోట్ల అవినీతి జరిగిందని, ఆ సొమ్మంతా బీఆర్ఎస్ నాయకుల జేబుల్లోకి వెళ్లిందన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రతి సబ్‌స్టేషన్‌ను సందర్శించి ఎన్ని గంటలు విద్యుత్ అందిస్తున్నారని విచారణ చేపట్టగా సబ్‌స్టేషన్ నుంచి లాగ్‌బుక్కులను ఏడీ కార్యాలయానికి తరలించుకున్నారని



సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి రఘువీర్‌రెడ్డి

అన్నారు. వాస్తవంగా తప్పు జరగకుంటే ధర్నాలు ఎందుకు చేయాల్సి వచ్చిందన్నారు. ప్రజలను మభ్య పెట్టేందుకే బీఆర్ఎస్ ప్రభుత్వం నాటకాలు ఆడుతుందన్నారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, నాయకులు కృష్ణయ్య, రామలింగం , శ్రీనివాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.